ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20.12.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని రూపుమాపే లక్ష్యాన్ని ప్రభుత్వం త్వరలో సాధిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

2. బీజేపీ ఫిర్యాదు చేయటంతో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

3. ఎనిమిదవ విడత పరీక్షా పె చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు MyGov పోర్టల్‌లో జనవరి 14 వరకు పేర్లు నమోదు చేసుకోవవచ్చు.

4. వచ్చే ఏడాది ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతాయి.

5. హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్, జమ్మూ-కశ్మీర్, లడఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో ఈరోజు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## FINAL AMIT SHAH-J&K MEETING

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉగ్రవాదంపై అనుసరించే విధానానికి అనుగుణంగా, జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని రూపుమాపే లక్ష్యాన్ని ప్రభుత్వం త్వరగా సాధిస్తుందని , ఇందుకోసం అన్ని వనరులను అందుబాటులోకి తీ సుకొస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జమ్మూ కాశ్మీర్‌పై నిన్న న్యూఢిల్లీలో జరిగిన అత్యున్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ అమిత్ షా... జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదంపై అదుపు సాధించేందుకు మోడీ ప్రభుత్వం , అన్ని భద్రతా దళాల ఉమ్మడి ప్రయత్నాలతో క లిసి పనిచేస్తోందని అన్నారు. శాసనసభ ఎన్నికలు , లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం దేశ ప్రజాస్వామ్యంపై వారికి పూర్తి విశ్వాసం ఉందని రుజువు చేస్తోందన్నారు. ఉగ్రవాద సంఘటనలు , అక్రమ చొరబాట్లు, ఉగ్రవాద సంస్థల్లో యువత చేరిక లో గణనీయమైన తగ్గుదల కోసం భద్రతా సంస్థలు చేస్తున్న కృషిని హోంమంత్రి ప్రశంసించారు. మోడీ ప్రభుత్వం నిరంతర , సమన్వయ ప్రయత్నాల కారణంగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థ దాదాపు అంతం అయిందని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు సమన్వయంతో పని చేయడం కొనసాగించాలని అమిత్ షా అన్ని భద్రతా సంస్థలను ఆదేశించారు.

**NSD**

## DP-RAHUL FIR

బీజేపీ ఫిర్యాదుతో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భారతీయ న్యాయ్ సంహితలోని సెక్షన్ 109ని మాత్రమే తొలగించామని , మిగతా సెక్షన్లన్నీ ఫిర్యాదులో ఇచ్చినట్లే ఉన్నాయని ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్ - బన్సూరి స్వరాజ్, హేమంగ్ జోషి లతో కలిసి లోక్‌సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సెక్షన్ 109 (హత్య ప్రయత్నం) , 115 (తీవ్రంగా గాయపరచడం), ఇంకా 117, 125, 131, 351 సెక్షన్ల కింద - పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో నిన్న ఫిర్యాదు చేశారు.

**NSD**

## PARIKSHA PE CHARCHA

పరీక్షా పె చర్చా 8వ సంచిక వచ్చే నెల జనవరి లో జరు గుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడేందుకు పేర్లు నమోదు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. MyGov పోర్టల్‌లో జనవరి 14 వరకు నమోదు చేసుకోవచ్చు . పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి, జీవితాన్ని పండగలా మార్చుకునే లా విద్యార్థులు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ప్రోత్సహించ డం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం . 6 నుండి 12వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోసం MCQ ఫార్మాట్‌లో క్విజ్ పోటీని రూపొందించినట్లు విద్యా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయంలో, విద్యార్థులు తమకు నచ్చిన ప్రశ్నలను ప్రధానమంత్రిని అడ గవచ్చు. ప్రశ్నలు - పరీక్ష ఒత్తిడి, కెరీర్, భవిష్యత్తు ఆకాంక్షలు, జీవితం గురించిన వాటికి సంబంధించినవై ఉండాలి.

**NSD**

## LS SPEAKER INSTRUCTION

ఏ రాజకీయ పార్టీ , పార్లమెంటు సభ్యుడు లేదా ఎంపీల సమూహాలు పార్లమెంటు భవనా నికి సంబంధించిన భవన గేట్ల వద్ద ఎటువంటి ధర్నా , ప్రదర్శనలు నిర్వహించకూడదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆదేశాలు జారీ చేశారు. నిన్న పార్లమెంటు ఆవరణలో జరిగిన నిరసనల సందర్భంగా కాంగ్రెస్, బిజెపి ఎంపిలు ఒకరినొకరు గేటు వద్ద తోసుకోవడంతో ఇద్దరు ఎంపీలు గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ చేశారు.

**NSD**

## AMIT SHAH-WB

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పశ్చిమ బెంగాల్ లో పర్యటిస్తారు . డార్జిలింగ్ జిల్లా సిలిగురిలో రేపు ఉదయం 10:30 గంటలకు సశస్త్ర సీమా బల్ - SSB వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి హాజర వుతారు. నేపాల్ , భూటాన్ సరిహద్దులను రక్షించే బాధ్యత ఈ సశస్త్ర సీమా బల్ ది.

**NSD**

## VP-IFS ADDRESS

పార్లమెంటు చర్చలకు కేంద్రంగా లేకపోతే, అది అసంబద్ధంగా ఉండిపోతుందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. అటువంటిదే జరిగితే దేశ ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, కాబట్టి ఇటువంటి అంశాలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. నిన్న న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రొబేషనర్లను ఉద్దేశించి ఉప రాష్ట్రపతి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సుస్థిర అభివృద్ధిని సాధించాలని అన్నారు. అభివృద్ధి అవసరాలను తీర్చడానికి భూమి అవసరం ఉన్నప్పుడల్లా, అటవీ భూమిలో కొంత భాగాన్ని ఉపయోగించుకోవలసి ఉంటుందని చెప్పారు. అటువంటి సందర్భాలలో నష్టపరిహారాన్ని పూరించుకోవడానికి అడవుల పెంపకం చాలా అవసరమని పేర్కొన్నారు.

**NSD**

## WORLD PARA ATHLETICS

వచ్చే ఏడాది న్యూఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 2025 ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తారు. భారత్‌లో ఈ క్రీడా పోటీలు జరగడం ఇదే తొలిసారని ప్రపంచ పారా అథ్లెటిక్స్ ప్రకటించింది. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. న్యూఢిల్లీలో 2025 లో జరిగే 12వ ఎడిషన్ ఇది. దోహాలో 2015, దుబాయ్ లో 2019, కోబ్ లో 2024 తర్వాత ఆసియాలో ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు నాల్గవసారి నిర్వహించబడుతున్నాయి. అంతే కాకుండా భారత్ - వచ్చే ఏడాది మొదటిసారిగా ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌కు కూడా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇది మార్చి 11 నుండి 13 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతుంది.

**NSD**

## IMD-WEATHER

హిమాచల్ ప్రదేశ్ , పశ్చిమ రాజస్థాన్ , జమ్మూ-కశ్మీర్, లడఖ్, గిల్గిత్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో ఈరోజు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో తీవ్రమైన చలి పరిస్థితులు రానున్న రెండు రోజుల పాటు కొనసాగుతాయి. తూర్పు రాజస్థాన్ , జార్ఖండ్‌లలో ఉదయం , రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్ , యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 3 రోజుల్లో వాయువ్య, తూర్పు భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలలో చెప్పుకోదగ్గ మార్పేమి ఉండదని ఆ శాఖ తెలిపింది. మహారాష్ట్ర, మధ్య భారత్ లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 3 రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో మంచు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

**SANJIO EP-I 19.12.2024**

**FINAL AMIT SHAH-J&K MEETING**

Union Home Minister Amit Shah has said that said in line with Prime Minister Narendra Modi’s Zero Tolerance Policy against terrorism, Government will achieve the goal of Terror Free Jammu and Kashmir at the earliest and all resources will be made available for this. Chairing a high-level security meeting on Jammu and Kashmir in New Delhi today, Mr Shah said, the Modi Government, with the joint efforts of all security forces, is committed to establish complete dominance over terrorism in Jammu and Kashmir. He said that the unprecedented participation of the people of Jammu and Kashmir in the Assembly elections and Lok Sabha elections shows that they have full faith in the democracy of the country. The Union Home Minister appreciated efforts of the security agencies for a significant decline in terrorist incidents, infiltration and recruitment of youth in terrorist organizations. He said, due to the sustained and coordinated efforts of the Modi Government, the eco-system of terrorism in Jammu and Kashmir has almost ended. Mr Shah directed all security agencies to continue working in a coordinated manner to eliminate terrorism in Jammu and Kashmir. He emphasized on the implementation of Area Domination Plan and Zero Terror Plan in mission mode.

**<<<>>> ANUPAM/SAKLEN/2106**
**SHUKLA MP-I 20.12.2024**

**DP-RAHUL FIR**

Delhi Police has filed an FIR against Congress leader Rahul Gandhi on BJP's complaint. Delhi police in a statement said it has only removed section 109 of Bhartiya Nyay Sanhita and all other sections are the same as given in the complaint. BJP MPs Anurag Singh Thakur, along with fellow MPs Bansuri Swaraj and Hemang Joshi had lodged a complaint against Lok Sabha Leader of Opposition Rahul Gandhi at Parliament Street Police Station yesterday under Sections 109 (attempt to murder), 115 (voluntarily causing grievous hurt), 117, 125, 131 and 351 for injuring BJP MPs by pushing them.

**CB/PRIYA/ANUPAM/0347**

**SHUKLA MP-I 20.12.2024**

**PARIKSHA PE CHARCHA**

The 8th edition of Pariksha pe Charcha will be held next month. Registration for this Prime Minister Narendra Modi's unique interactive program has already started and will remain open until 14th January on MyGov Portal. This program has conceptualized to reduce examination stress and encourage students, teachers, and parents to celebrate life as an Utsav. In a statement, Ministry of Education said, a quiz competition in MCQ format has been developed for the students of classes 6 to 12, teachers, and parents. During the registration process, students can submit questions of their choice that they would like to ask the Prime Minister. The questions may be related to dealing with examination stress, career, future aspirations or about life in general.

**CB/SAKLEN/0435**

**SHUKLA MP-I 20.12.2024**

**LS SPEAKER INSTRUCTION**

Lok Sabha Speaker Om Birla has issued strict instructions that no Political Party, Member of Parliament or groups of MPs will hold any dharna and demonstration at any building gates of the Parliament House. The instruction has come in the wake of the incident in the Parliament precincts yesterday as Congress and BJP MPs shoved each other at the gate during protests which led to injury and hospitalization of two MPs.

**CB/ANUPAM MISHRA/MAIL/0344**

**BAIG NP-I 19.12.2024**

**AMIT SHAH-WB**

Union Home Minister Amit Shah is arriving in West Bengal on Friday. He is scheduled to attend the foundation day program of the Sashastra Seema Bal,SSB at around 10:30 am on Saturday in Siliguri, Darjeeling district. The SSB is responsible for guarding the borders of Nepal and Bhutan.

**<><><>KALYAN LAHA/KOLKATA/MAIL/0058 HRS.**

**SANJIO EP-I 19.12.2024**

**VP-IFS ADDRESS**

Vice President Jagdeep Dhankhar today cautioned that if Parliament does not remain a center of dialogue, debate, and discussion, then it will slide into irrelevance. He said that such a decline would pose a serious threat to country's democratic values, which must be nurtured carefully. Addressing the Indian Forest Service probationers at the Parliament House Annexe in New Delhi today. Mr Dhankhar also cautioned against viewing developmental or environmental issues through a political prism. He said that everyone has to keep the national interest first. Highlighting the importance of balancing development with sustainability, the Vice-President emphasized that whenever development occurs and there is a necessity for land to meet development requirements, a portion of the forest land has to be converted. He further stated that authentic and genuine compensatory afforestation is essential in such cases. He said that nature has gifted India bountifully in all parts of the country and their efforts can make a significant difference in showcasing nation's rich wildlife, flora, and fauna.

**<<<>>> SAKLEN/2049**

**SHUKLA MP-II 20.12.2024**

**WORLD PARA ATHLETICS**

New Delhi is set to host the 2025 World Para Athletics Championships at the city’s Jawaharlal Nehru Stadium next year. It will be the first time the event will be held in India, the World Para Athletics announced yesterday. The event will take place from September 26 to October 5.

New Delhi 2025 will be the 12th edition of the championships and the fourth time it has been hosted in Asia, following Doha 2015, Dubai 2019, and Kobe 2024. In addition, the Indian capital will also host a World Para

Athletics Grand Prix for the first time next year. It is scheduled to take place from March 11 to 13, also at Jawaharlal Nehru Stadium.

**<><>MANIK/NET/0540**

**SHUKLA MP-I 20.12.2024**

**IMD-WEATHER**

India Meteorological Department has forecast cold wave to severe cold wave conditions over Himachal Pradesh, west Rajasthan, Jammu-Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Punjab, Haryana and Chandigarh today. Cold wave conditions in these regions will continue for the next two days. East Rajasthan and Jharkhand are likely to experience dense fog conditions during the night and morning hours today. The weather department also predicted heavy rainfall accompanied by thunderstorms and lightning over Coastal Andhra Pradesh and Yanam. The IMD said that there will be no significant change in minimum temperatures likely over Northwest and Eastern India during the next 3 days. The met department said that Maharashtra and Central India is likely to witness a rise in minimum temperature by 2-3 degrees Celsius. Ground Frost conditions are likely to prevail in Himachal Pradesh in the coming 3 days.

**PALLAVI/0637**